# శ్రీనివాస కల్యాణం

'శర్ధం'



## 1

శ్రీ సీను గారికి —

వందనములు. మీ పూర్తి పేరేమిటో నాకు తెలియదు. అందరూ మిమ్మల్ని "సీను" అని పిలిచేది నాకు తెలుసు. సీను అంటే శ్రీనివాసరావు, శ్రీనివాసమూర్తి లేక సింపుల్‌గా శ్రీనివాసులు కావచ్చు. నేనుకూడా "సీను" అని సంబోధించినందులకు క్షమించండి. ఏం చేసేది. సందర్భం అలాగ వెంటాడింది.

ప్రస్తుత విషయం ఏమంటే - మీరు మా ఇంటలో అద్దెకు వచ్చినప్పుడు మీరు బ్రహ్మచారి అయినా సత్పురుషులని అందరూ (అందులో నేనూ ఒకప్రాణినే) భావించారు. మొదట మీరేమో మీ ఉద్యోగమేమో అనేటట్లువుంటిరి. ఉన్నట్లుండి మీలో ఎందుకు యీ మార్పు? నాకు వెలుపల మొగం చూపించటానికే కష్టంగావుండే. ఎప్పుడూ మా ఇంటి గడప వైపే పొంచిచూసేది ఎందుకు? అమాంతం మింగేసేటట్లుఅంత తీక్షణంగా చూస్తే యౌవనంలోవున్న పెళ్ళికాని చిన్నది ఎంత చిన్నబుచ్చుకుంటుందో ఊహించలేరా. అప్పుడే నా అన్నయ్య నాకొకవార్నింగ్ యిచ్చాడు. మిమ్మల్ని మంచివారుగాతలచిననేను మీపైన నిందలేసేందుకు నాకు మనస్సురావటంలేదు. అమాయకురాలైన నా అసహాయస్థితిని గ్రహించి వేరేవారి దృష్టిలో మేము శంకితులు కాకుండా చూడండి. ఈ విషయంలో నాకేమైనా తెలిపే ఉద్దేశం వుంటే ఒక చీటీలో వ్రాసి నా బెడ్‌రూం కిటికీ పైభాగం పెంకుల మధ్య పెట్టండి. ఆ జాగా నాకు తప్ప వేరే వారికి తెలియదు. మీరు ముఖాముఖి ఏ కాంతంలోనైనా దయచేసి పలకరించవలదని మనవి. ఒకవేళ మీరు ధైర్యం చేసి నన్ను సంబోధించి పలకరిస్తే కేవలం వ్యర్థం అవుతుంది. ఎప్పుడూ మీ సుఖాన్నే కోరే...

సుగాత్రి.

కుమారి సుగాత్రి గారికి...

ఈ సాయంకాలం ఆఫీసునుండి వస్తూనే నాగది వాకిలి సందునుండి వేసిన మీ జాబుచూచి భ్రాంతి చెందాను. నా మీద మీకు ఇలాటి దురభిప్రాయం కలిగిందంటే నా దురదృష్టమేమో. నిజం చెప్పాలంటేమీపై నాకు లేశమంతవ్యామోహంగానీ లేకవేరొక తీరు దురభిప్రాయంగాని లేదు మీకు నేను మీ యింటిలో వుండేది కష్టంగా వుంటే వేరే చోట రూమ్ చూచుకుంటాను. ఒక్క 15 రోజులు గడువు ఇప్పించండి.

సీను.

శ్రీ వారికి.

మీ జాబు (అదే పెంకుల సందులో పెట్టింది.) నా చేతిలో వుంది. నా జాబు మిమ్మల్ని ఇంత కలవరం పెట్టిస్తుందని భావించలేదు. మరొకరి మనస్తత్వ గ్రహణ శక్తి మీకు తక్కువ. మా ఇల్లు ఖాళీ చేసేటట్లు వ్రాసారు. మిమ్మల్ని ఇంటి నుండి పంపించే యోచన నాకులేదు. నా ప్రథమ జాబులోని ఒక వాక్యం తర్కించుకొని చూడండి. పరుల దృష్టిలో మేము శంకితులు కాకుండునట్లు నడచుకొమ్మన్నాను. దాని అంతరార్థం నేనే వివరంగా తెలుపాలా?

దయచేసి మా యింటినుండి వెళ్ళవద్దండి. మీలాటి స్వాభిమానులు మాకు దొరికేది కష్టం.

దీనికి జవాబు మళ్ళా పెంకులమధ్య దొరుకుతుందని నమ్ముతున్నాను.

వినయంతో...

సుగాత్రి.

కు॥ సుగాత్రి గారికి...

ఇటీవలి మీ రెండవ జాబు చదువుకొని మనస్సులో కొంత నెమ్మది పొందాను. మీ మనస్సును ఇప్పుడు బాగా అర్థంచేసుకొన్నాను. మీఅభిప్రాయాన్ని ఎంత సూక్ష్మంగా తెలిపారు. మీ సాంగత్యాన్ని "వద్దు" అనేస్థితిలో నేను లేను. మీలాటి గగనకుసుమం నాకై తపిస్తూవుందని నేనెప్పుడూ అనుకోలేదు. అయితే ఈ విషయంలో ముందేమి చేయాలనేది నాకు తెలియటంలేదు. ప్రేమ వృక్షానికి అంకురార్పణం మీరు. దాన్ని ఎలాపెంచాలో ఆ తీరుకూడ మీరే తెలపండి.

సీను (శ్రీనివాసులు).

శ్రీ శ్రీనివాసులుగారికి,

ఈ విషయంలో మీ కర్తవ్యం చాలా సులభం. నా తండ్రిగారితో ఒకసారి సంప్రతించండి. నాకున్న కాంక్షను తేటగా ఒకసారి ఆయనకు తెలిపినాను. రేపొకరోజే ఆయన ఇంట్లో ఉంటారు. ఎల్లుండి ఉదయం క్యాంపు వెళ్ళితే మరొక పదకొండురోజులురారు. రేపే ఆయన్ని చూడండి. నాకోసం "ఆలస్యం అమృతం విషం" అన్నది మరచిపోకండి.

మరొక్క సంగతి...ఇంక లిఖిత పూర్వకంగా మీకేమీ అందించేందుకు వీలుపడదను కొంటాను. ప్రక్క ఇంటి పిళాలి కొంచం మన ఉత్తర ప్రత్యుత్తరాల సంగతి కని పెట్టిందన్న అను

మానం నాకేర్పడింది. దయచేసి ఇకమీద పెంకుల మధ్య జాబులు పెట్టకండి. తండ్రిగారి సమక్షంలో మాట్లాడ్డం చాలా ఉత్తమం. దేవుడు మీకు శుభం కలిగిస్తాడని నమ్ముతున్నాను.

ఈ దాసిని కరుణించండి.
సుగాత్రి.

## 2

రంగనాథరావు ప్రాతఃకాలపు తెలుగు వార్తలు వింటూ వున్నారు.

"సార్... రావచ్చా" అడుగుతూనే శ్రీనివాసులు వారి ఎదుట నిలబడ్డాడు.

"రావయ్యా...రా...కూర్చో ఏమిసమాచారం"

"మీతో ఒక మాట..." మాట ముగించలేదు. రావుగారు అడ్డుపడ్డారు...

"కమలీ... సీను వచ్చాడు... కాఫీ తే" కేక పెట్టాడు. పది నిమిషాల తర్వాత 21 సంవత్సరాల వడుచు కాఫీ తెచ్చి కూర్చొన్న శ్రీనివాసుల్ని చూచి సిగ్గుపడి గ్లాసును "టక్కు"ని టేబిల్‌పైన పెట్టి "తట్టు"ని లోపలికి వెళ్ళింది.

ఇది నా మూడో అమ్మాయి...సుగాత్రి... ఇంట్లో "కమలీ" అని పిలుస్తాం పదో క్లాసువరకూ చదివింది. ప్రపంచం తెలియని అజ్ఞాని" రావు చెప్పాడు అమ్మాయి గురించి.

"ప్రపంచం తెలియనిది!" ఆమె ప్రేమ లేఖల వ్యవహారం ఈయనకేం తెల్సు. మనస్సులో అనుకొన్నాడు శ్రీనివాసులు.

రావు జీ చెప్పుకుపోతున్నాడు. మొదటి ఇద్దరి అమ్మాయిల పెండ్లి నడిపించాను. మొదటి దాని పెండ్లికి నా భార్య నగలను అమ్మాను. రెండదాని పెండ్లి పొలాల్ని అమ్మివేసాను. ఈ కమల పెండ్లికి ఉన్న ఈ ఇలు అమ్మి దేశాంతరం పోవాలి." ఆవేదనతో కూడిన నవ్వు నవ్వాడు.

"ఎందుకు సార్ అలాచెప్తారు. పెళ్ళికి ఇల్లు అమ్మాలా! అమ్మాయి బంగారం బొమ్మ. కట్నం వేరే ఇచ్చుకోవాలా... నాన్సెన్స్..."

"నీ కేమయ్యా వందచెబుతావు. కట్నాలు లేక పెళ్ళిచేసుకొనే ఆదర్శ పురుషులు లేరు. కట్నకానుకల్ని ఖండించి ప్రచారం చేసే వారుగాని కార్యరూపంలో చూపగలిగిన వారు వున్నారా అని నా సందేహం"

"మీరు అందర్నీ ఆ పంక్తిలో కలపటం మంచిది కాదేమో. అలాటి ఆదర్శ పురుషుడు ఒక్కడైనా వుండకపోడు"

"ఏమోనయ్యా......అలాటి మహానుభావుడు ఎక్కడున్నాడని వెతకను. మాటకు ఒకటి చెబుతా ...నీవే వున్నావు బ్రహ్మచారివి ... ఎర్రగా నల మహారాజులా వున్నావు...చేతినిండా 400 రూపాయల జీతం. మా అమ్మాయి బంగారు బొమ్మ అని నీవే అన్నావు. అలాటి ఆదర్శమూర్తివి నీవే అయి కట్నం లేకుండా మా కమలని పెళ్ళి చేసుకొంటావా!... చెప్పు. నిజం చెప్పు...... తప్పకుండా ఒప్పుకోవు" హాస్యం చేస్తూ నవ్వారు రావు.

"మీరు నన్ను అంత చులకన చేసి మాట్లాడేది మంచిదికాదేమో. మీరు ఒప్పుకొంటే మీ అమ్మాయిని నేను పెళ్ళాడుతా. కట్నాలు - కానుకలు ఏమీ వద్దు. చింతచారు, అన్నం వడ్డించి "మీరిద్దరూ ఆలూమగలూ" అనండి చాలు" ఉద్రేకంతో అన్నాడు సీను.

"అదికాదయ్యా., నీవు మంచివాడవే.. కానీ మీ నాన్న నీ ధర రెండువేలకు కట్టాడు. వారితో విరోధం నా కిష్టంకాదు. రెండు వేలకు ఎక్కడికి పోను.. నడిచే కార్యం కాదు... అదివుండని... నిన్ను ఏదో మాటలకు దింపినాను... నీవు వచ్చిన పనేమిటో చెప్పనేలేదు."

"సార్.! నిజం చెప్పాలంటే మీ అమ్మాయికి నాకు పెళ్ళి ఏర్పాటుచేసే వుద్దేశం మీకుందా అని అడుగుదామని వచ్చాను. మీ అమ్మాయి నాకు నచ్చింది. ఆమెను పువ్వుల్లోపెట్టి పూజించుకొంటాను. ఒక నెలకుముందు నాకు స్టేట్ లాటరీలో ఐదువేలు వచ్చింది. అది నాపేరనే బేంకిలో వుంది. దీని విషయం మా యింటిలో ఎవ్వరికీ తెలీదు. మూడువేలు రేపు మీ కిస్తాను. మా తండ్రికి రెండువేలుఇచ్చి మిగిలిన వెయ్యితో పెళ్ళి "ఫైన్"గా జరిపించండి. ఇప్పుడేమి అంటారు... సరే అనండి." వింటున్న రావుజీ కళ్ళలో ఆనందబాష్పాలు రాలాయి.

## 3

సీను అనే మన శ్రీనివాసులు ఒకశుభలగ్నంలో తీవితో కమలి అనబడే సుగాత్రి కంఠంలో మంగళ సూత్రం మూడుముళ్ళు బిగించాడు. ఈ రోజుల సంప్రదాయం ప్రకారం ఆ రోజు రాత్రే శోభనం గది అనే రూముకు నవ దంపతుల్ని తోసి బైట గడియ పెట్టారు. నలుగురు కొంటెకొమ్మచ్చులు కిచ కిచ నవ్వుకొంటూ ఆడుకొంటూ ఆనవ్వులో లోపల కూడ గడియ పడింది. వారికి వినపళ్ళేదు.కొంచెం సేపటికి లోపల ఏమి సంగ్రామం జరుగుతుందో చూదామని ఒక లలన మెల్లగా వాకిలి త్రోసింది. పాపం వాకిలి బిగించుకొంది. "అమ్మో... లోపలివారు రసికులే" అంటూ వేరొక రమణి చెవిలో ఏదో చెప్పి నవ్వుకొంది.

## 4

"సుగాత్రీ"

"........."

"సుగాత్రీ..ఈ పేరు బాగున్నా వేగరం పిలువటం కొంచం కష్టంగావుంది. మీ యింట్లో పిలిచేలా కమలీ అనే పిలుస్తాను...కమలీ, ఇలారా"

అమ్మాయి దగ్గరికి వచ్చింది.

"ఎంతసిగ్గు, నీకు ధైర్యం ఒకపాలు ఎక్కువని నాకు తెలుసు. ఏమీ తెలయని నన్ను రెండే రెండు జాబులతో నీచీర కొంగులో ముడివేసావు. ఇప్పుడు సిగ్గుపడితే ఎలా?" అంటూ కరగ్రహణం చేసాడు శ్రీనివాసు.

"ఊరుకొండీ... ఏంమాటలు... సుగాత్రి ... జాబులు. ఇవేమీ నాకుతెలీదు. ఆ సుగాత్రి ఎవరు!"

"ఇంకెవరు...నీవే...నీనాటకం ఇప్పుడు మరీ అద్భుతం."

"అయ్యో రామ ... నేనేం నాటకం ఆడాను. నాకేమీ తెలీదు."

"ఏమీ తెలీదు పాపం! నన్ను ఏడిపించకు. నీవు వ్రాసిన లేఖలు భద్రంగా నా పెట్టెలో వున్నాయి. రేపు చూపిస్తాగా.. ఏయ్...దొంగా.. ఇప్పుడదంతా ఎందుకులే. నీవు అనుకొన్నట్లు

(మిగతా 9 వ పేజీలో)

శ్రీ వేంకటేశ్వర సాహిత్య పదావళి (రిజిష్టర్డు)
K. B. పాలెం :: కొల్లిపర (P. O.) :: గుంటూరు (జిల్లా) A. P.
స్పెషల్ పజిల్ నెం. 10 — రు. 4,000/-లు గెలుపొందండి.
1 కూపను రు. 1-00. 20 కూపన్లు రు. 15-00. ముగింపు : 2-2-73

కూపను :

| | | | | |
|---|---|---|---|---|
| | | రా | | |
| ఆ | | | | |
| | | | | డు |
| జ | | | | |

ప్రక్కగళ్ళలో అడ్డము 4 తెలుగు చిత్రముల పేర్లు ఒక అక్షరాన్ని ఆధారంగా వుంది. పూర్తి చిత్రముల పేర్లు వ్రాసిన వారికి కరెక్టుకు రు. 2,500/-లు, 1తప్పునకు రు. 1,500/-లుబహుమతి యివ్వబడును. నిబంధనలు : (1) తెల్ల కాగితంపై కూపను తయారుచేసి పంపవచ్చును. ఒకరు ఎన్ని కూపన్లు అయినను పంపవచ్చును. (2) మీ కూపన్లతో యం. ఓ. రశీదు జతచేసి పంపవలెను. యం. ఓ. రశీదులేని కూపన్లు చెల్లవు. (3) తమ కూపన్లపై స్వంతఅడ్రసు తెలుగులోనే వ్రాయవలెను. ముగింపు తరువాత వచ్చినవి చెల్లవు. (4) రిజిస్ట్రాఫీసులో సీలుచేసిన కీసొల్యూషన్‌లోని ప్రతి గడిలోనికి మీరు పంపు చిత్రముల పేర్లు సరిపోవలెను. (5) తమ కూపన్లతో 35 పై॥ లు స్వంత అడ్రసుగల కవరు పంపినవారికే విజేతల లిస్టు, కొత్త కూపన్లు పంపబడును.
కీ సొల్యూషన్ 8-2-73 ఆంధ్రజ్యోతి డైలీ చూడండి.

లభిస్తుందని పసుపు, కుంకుమలు చిరకాలం నిలుస్తాయని భావన. పసుపు కొమ్ము మంచి ఓషధిగుణాను. దీని మీదనుండి ప్రసరించే గాలి కూడా శుభ్ర పడుతుంది. ఆయుర్వేద రీత్యా అంటు వ్యాధులు దరిజేర నేరవు. గడపలకు పసుపు రాసి, కుంకుమ బొట్టు పెట్టి ద్వారానికి మామిడి తోరణంకడితే ఎంత శోభాయమానంగ వుంటుంది? మామిడాకుల అందం మరి దేనికీ రాదు.

ముగ్గుల్లో కూడా ఎన్నోరకాలు వున్నాయి. శివుడు కళ్ళు, పద్మం, గుంటలకోనేరు. పాముల బుట్ట, జోకర్ల ముగ్గు, ఏనుగుల ముగ్గు, పన్నీరు బుడ్డి,గంధపుగిన్నె, మల్లిపందిరి తాబేలు, కొబ్బరి బొండాలు, మారేడు దళము సజ్జ, అడ్డదాస, నిమ్మ గుత్తివంటివి పుష్యమాసంలో తెలుగు ఇంటి ముంగిళ్ళ కనబడే, ముగ్గుల్లో కొన్నింటి పేర్లు. ఇంకా సంక్రాంతి రోజుల్లో విస్తరాకు. బాణము, గుమ్మడికాయ, సంక్రాంతి ముగ్గు, వైకుంఠ ద్వారాలు, పాము, రథం అనేవి ముఖ్యంగా ఎన్నో కనిపిస్తాయి. పండుగ చివరి రోజుల్లోరథం తాడు పొడుగ్గా వేస్తారు. (ఈ రథంముగ్గుగురించే కార్టూనిస్టులు ఎగతాళిపట్టిస్తుంటారు. ఒకావిడరథం తాడును మరొక రింటి రథం తాడు దాకా పొడుగ్గా వేసుకుంటూ వెళ్ళి ఇల్లు తప్పి పోయిందిట.) (ఈ ముగ్గులన్నీ ఏలా వుంటాయో చూపించాలంటె ఆ బొమ్మలు చాలా పేజీలను మింగే స్తాయి కాబట్టి కొన్నిటిని మాత్రం చూపాను).

ఈ ముగ్గుల పండుగ మనకేకాదు. ఒరిస్సా ప్రాంతంలో వీని ప్రాముఖ్యత బాగా కనిపిస్తుంది. పుష్య మాసంలో ఆంధ్రలో అయితే, మార్గశిర మాసంలోఒరిస్సాలో ముగ్గుకు ప్రాధాన్యం, ముగ్గుల చిత్రాన్నిఒరిస్సాలో "ఝుటి"అంటారు.ఒరిస్సావారి ముగ్గుల్లో అష్టదళ పద్మానికి ప్రాముఖ్యం ఎక్కువ. పద్మాన్నే వారు పలురీతుల వేస్తుంటారు. ముగ్గు వేసేముందు వేయదలచిన ప్రాంతాన్నంతా వారు గోమయంతో అలికి నియమిత ప్రదేశాల్లోనే ముగ్గులుంచుతారు. మరీ ముఖ్యంగా వారు ముగ్గు నుంచు ప్రదేశంలో ప్రత్యేకించి వృత్తాకారముగా జేగురు పూతపూసి అది ఆరిన తరువాత దానిపై ముగ్గు అలంకరిస్తారు.

మెట్ల మీద కూడా వారు ముగ్గువేస్తారు. కాన యితే మెట్లమీదంతా ముగ్గుఉంచక మెట్లకు ఒక కొసనుగాని, రెండు కొసలగాని మధ్యగాని జేగురుతో గుండ్రంగా అలికి అందులో చిన్న చిన్న చిత్రాలనలంకరిస్తారు. ఆఖరి మెట్టుపై పూర్తిగా అలంకరిస్తారు.

అయితే వీరు ముగ్గుకు సాధారణంగా వరిపిండి గుల్ల ముగ్గు వాడక బియ్యం నానబెట్టి, బాగా రుబ్బి అందులో చిన్న దూదిపింజెను ముంచి వేళ్ళతో నొక్కుతూ ఉంగరపు వేలితో ముగ్గును రూపొందిస్తారు. మార్గశిర మాసంలో ప్రతి గురువారం లక్ష్మీపూజ చేయడం వీరి ఆచారం, ప్రతి గురువారం ధాన్యం చిన్న చిన్న గంపల కెత్తి ఆ గంపలను పూజిస్తారు. వాటిని పెట్టే స్థలాల్లోనూ, వాటి వెనుక గోడలపైన చతురస్రంగాగాని, దీర్ఘచతురస్రంగా గాని జేగురు నలుదుతారు. రేపు పూజ అనగా బుధవారంనాడు ఈ ముగ్గుల అలంకరణ నిర్వహిస్తారు. ఉదయం గోమయంతో అలకడం మొదలు పెడితే సాయం కాలానికి ముగ్గుల అలంకరణ పూర్తవుతుంది.

వీరి ముగ్గుల్లో పద్మానికే ప్రాముఖ్యం అయినా ఇంకా శంఖం, చక్రం, కుంభం, స్వస్తిక్, పెరుగుకడవ, లక్ష్మిపాదములు, తులసికోట మొదలైనవాటిని అలంకరిస్తారు. ధనలక్ష్మిని పూజిస్తారు కనుక వరివెన్నులు, గాదెచిత్రాలు కూడా వుంటాయి.

అన్ని కులాలవారూ గురువారం పూజలు చేస్తారు. పూజ అయిన ఆ మాసపు తొలి గురువారం తరువాతనే కోతలు ప్రారంభిస్తారు. పంట కోత కొచ్చినా కూడా అంతకు ముందే, పూజ అయితేగానీ వారు కోతపనికి పూనుకోరు.

పూజనాటి సందడి ఒక ఎత్తయితే అంతకు ముందునాటి ముగ్గుల సందడి ఒక ఎత్తు. ఏమయినా ముగ్గుల అలంకరణలోని ఆనందం, స్త్రీకి అది నేర్పే నేర్పు, కూర్పు, ఓర్పుకు సాటి పండుగ రోజుల్లో మరొకటి లేదా అనిపిస్తుంది.

తెల్లవారుఝామునే లేచి కోడికూతల నేపథ్యం కమ్మని సంగీతంగా, చిరుచలిగాలుల చల్లదనంలో దూరంగా అక్కడక్కడ భోగిమంటలు వెచ్చదనం అనుభవిస్తున్న పిల్లకాయల కేరింతలే ప్రశంసలుగా కల్లాపి జల్లి వచ్చని ముంగిలిపై తెల్లని ముత్యాల్లాంటి ముగ్గుల నలంకరిస్తున్న తెలుగు పడుచు అప్పుడు స్వయానా ప్రకృతి కాంతలానే గోచరమౌతుంది. ముగ్గుల నిగ్గులతో, ముగ్గుల నిగ్గులలో తేజరిల్లుతుంది. ★

# శ్రీనివాస కళ్యాణం

(7 వ పేజీ తరువాయి)

మనపెళ్ళి శుభంగా ముగిసింది."

"అది కాదండీ... నాకు..." ఏమోచెప్ప బోయింది అమ్మాయిగారు.

"ఓహో కమలీ...పిచ్చి కమలీ... ఏమీ భయపడకు. నీకు మనసిచ్చిన వాడు నేను. నా భార్యవునీవు... సరేనా" గట్టిగా నవ్వాడు సీను. కమలికూడా నవ్వింది అతి సన్నగా.

## 5

"ఏయ్ కమలీ... ఇదో చూడు... నీవురాసిన జాబులు. ప్రేమలేఖలు!... నీవు రాసిందేకదా. చెప్పు

కమల చూచి చదువుకొని అదిరిపడింది.

"ఇదేమి చిత్రంగా వుందే. ఇలాటి పిచ్చిపని నేనెప్పుడూ చేయలేదు. నా పేరు సుగాత్రి కాదు. కొంచెం ఆగండి ... ఇవి నాన్న వ్రాసిన లేఖల్లా వుంది. ఔను ... ఇవి నా తండ్రిగారు వ్రాసిందే ... సందేహం లేదు."

శ్రీనివాసులు ఆశ్చర్యంతోఆమెవైపుచూచాడు.

"నీ నాన్నగారు ... ప్రస్తుతం సాక్షాత్ పిల్ల నిచ్చిన మామగారు-యాభై ఏండ్లు దాటిన వృద్ధులు ...ఇలాటి ప్రేమలేఖలు వ్రాసారంటే ఆయనకు పిచ్చా?"

"ఔనయ్యా ఔను ... పిచ్చి నాకే. కమలకి ఈ లేఖల సమాచారం ఏమీతెలీదు. అవి వ్రాసింది నేనే." వెనుక నుండి వినిపించింది రంగనాథరావు గంభీర కంఠం.

"మీరు వ్రాసారా ఇవి? దీని అర్థమేమిటి? ఇదేమి జగన్నాటకం?"

"ఏముంది. నీకు చెప్పినట్లు కట్నాలిచ్చి పెళ్ళిచేయడం బీదవాడైన నాకు సాధ్యం కాకపోయింది. నీ మంచితనాన్ని గ్రహించి నీకెలాగైనా కమలనిచ్చి పెళ్ళి చేయాలని సంకల్పించుకొన్నాను. ఈ కాలం కుర్రాళ్ళకు "ప్రేమలేఖలు" మరి "మనోరంజకమైన అమ్మాయిల పేర్లు" ఇలాంటి విషయాల్లో పనిచేస్తుందని ఇప్పటి సినిమాలు చాటుతున్నాయి. ఒక "ఎక్స్ పెరిమెంటు" చేసి చూద్దామని "సుగాత్రి" పేరుతో ఒక చిన్న ప్రయోగాన్ని చేసాను. ఫలించింది. ఇటు చూడయ్యా... నీకు నేను చేసిన మోసం ఏమీలేదు... కమలని నీవు మెచ్చావు. ఒప్పుకొన్నావు. నీకు కావల్సింది అమ్మాయి అందం... మంచితనం. ఈ రెంటికి కమల ఎంతమాత్రం తీసిపోదు ఒకవేళ నేను చేసింది మోసమని నీవు తలిస్తే నాపైగాని అమ్మాయిపైనగాని పగ పూనవద్దు... నన్ను క్షమించు... కమలని కరుణించు" వణుకుతున్న ధ్వనితో చెప్పారు రావు గారు.

"అయ్యో...అలాటి మాటలు అడకండి. మీరు పెద్దవారు. నన్నడిగితే మీరు నడిపించిన విధం ఆడపిల్లల కన్న పేదవాండ్లకు దారి చూపించే ఒక అస్త్రం. మీపైన పగ ఏమాత్రం నాకు లేదు" వంగి నమస్కరించాడు సీను. "పుత్ర పౌత్రాభి వృద్ధిరస్తు" ఆశీర్వదించారు రంగనాథరావు."నాన్న ఎంత మేధావి" ఆశ్చర్యపోయింది "కమలి"... కాదు రావుజీ కల్పనా లోకపు సుగాత్రి. ★


దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము



హస్త ప్రయోగం అవయవము చిన్న దగుట. అవసరకాల మందు అసంతృప్తి శుక్లనష్టము,నపుంస కత్వము, ఉబ్బసము, కుష్టు, బొల్లి, చర్మ వ్యాధులు. కడుపునొప్పి. సెగవుడు... పోస్టుద్వారా చికిత్స చేయబడును.

డా॥ పి. కుమారస్వామి దేవర.
టి. బి. రోడ్ తెనాలి ఫోన్‌నెం. 551.
బ్రాంచి: 9డి. శివాజి స్ట్రీట్ మద్రాసు-17.